Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 150 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 15 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఛత్తీస్‌గఢ్‌లో 29 మంది మావోయిస్టుల లొంగుబాటు



**ఇంటర్నెట్ డెస్క్:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గినట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

## ఈ సంక్రాంతి సర్వైశ్వర్యం, సమృద్ధి ప్రసాదించాలి : డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పవన్ ఆకాంక్షించారు. సంక్రాంతి అనగానే మన మదిలో మెదిలేది.. భోగి మంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్త దుస్తులు, పిండి వంటలు అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పల్లెలు పండుగ శోభతో కళకళలాడు తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు. 'మహా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ సంక్రాంతి తెలుగు వారందరికీ సర్వైశ్వర్యం, సమృద్ధి, శుభమంగళాలను



ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడిని వేడుకుంటున్నానని చెబుతూ.. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు' అని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

## పండగ వేళ గుడ్ న్యూస్.. ఖాతాలు చెక్ చేసుకోండి

**అమరావతి, (రాజధాని వార్తలు):** సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం బుధవారం చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. అలాంటి వేళ ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు స్పందించారు. పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవులు, డీఏ ఎరియర్లను ప్రభుత్వం విడుదల చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి సంక్రాంతి పండుగను తామందరం చాలా సంతోషంగా జరుపుకుంటామని చెప్పారు. గతంలో సీఎం చంద్రబాబును కలిసి సరెండర్ లీవులకు సంబంధించిన నగదు విడుదల చేయాలని కోరగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పోలీసులు అందరి తరపున కృతజ్ఞతలతోపాటు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు. అలాగే ఈ నిధులు విడుదలకు సహకరించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమ్ మంత్రి అనితతోపాటు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకి ఈ సందర్భంగా శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు. సంక్రాంతి పండగ వేళ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులకు డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవులతో పాటు కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో భోగి పండుగ రోజు ఈ నగదు బకాయిలు చెల్లించింది.

నగదు ఖాతాల్లో జమ కావడంతో వారంతా ఆనందంలో ఉన్నారు. డీఏ, డీఆర్ఏ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో రూ.70 నుంచి రూ.80 వేల వరకు నగదు జమ అవుతుంది. పండగ పూట డీఏ, డీఆర్ఏ బకాయిలు జమ కావడంతో ఉద్యోగులతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సుమారు 5.70 లక్షల మంది ఖాతాల్లో ఈ నిధులను ఆర్థిక శాఖ జమ చేస్తోంది. ప్రభుత్వానికి, సీఎంకు ఉద్యోగ సంఘాలు సైతం కృతజ్ఞతలు తెలియజేశాయి.

## మకర జ్యోతి దర్శనం.. అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిమల

**తిరువనంతపురం, (రాజధాని వార్తలు):** శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10.00 గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించలేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది. దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలి వస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం




3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.

## భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు ఫ్యామిలీ




**కుప్పం, (రాజధాని వార్తలు):** సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా పాల్గొంటున్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తో పాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లలకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజుల పాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపు కోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితో పాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. అలాగే చిన్నారులకు ఆటల పోటీలు..మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ఫైట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

## భోగి వేడుకల్లో హైలెట్‌గా నిలిచిన భారీ భోగి దండ

**కోనసీమ జిల్లా, (రాజధాని వార్తలు):** హిందువులు జరుపుకునే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. తెలుగువారు మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. ముఖ్యంగా మొదటి రోజు నిర్వహించే భోగి ప్రత్యేకమనే చెప్పుకోవాలి. తెల్లవారుజామునే అభ్యంగ స్నానమాచరించి.. ఆవు పేడతో చేసే పిడకలను భోగి మంటల్లో వేస్తారు. చిన్నా పెద్దా అంతా కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆడిపాడుతూ ఉత్సాహంగా గడుపుతారు. ప్రతి ఇంటి ముంగిళ్లలో భోగి మంటలు దర్శనమిస్తాయి. ఇంట్లోని పాత, ఉపయోగంలో లేని వస్తువులను భోగి మంటల్లో వేస్తే శుభం కలుగుతుందని ప్రజలు విశ్వసిస్తారు. ఇదిలా ఉండగా.. భోగి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ కోనసీమలో రూపొందించిన భారీ భోగి దండ అందరినీ ఆకట్టుకుంటోంది. అమలాపురంలోని రంగాపురం గ్రామస్థులు ఈ భోగి మాలతో నేటి సంక్రాంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దాదాపు 20 వేల పిడకలతో 1000 అడుగుల భారీ భోగి దండను తయారు చేశారు గ్రామస్థులు. ఆ ఊళ్లోని విశ్వనాథ రాజు కుటుంబం.. స్థానికులతో కలిసి ఆవు పేడతో 20 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారు చేసింది. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసేందుకు గత ఆరేళ్లుగా భారీ భోగి దండలను గ్రామస్థులు తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం 400 అడుగులతో మొదలైన భోగి దండ తయారీ నేడు 1000 అడుగులకు చేరిందని ఆ ఊరి ప్రజలు వివరించారు. సుమారు అర కిలోమీటర్ మేర



ఉన్న ఈ భారీ భోగి మాలను గ్రామస్థులతో కలిసి విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు భోగి మంటలో వేశారు. ఈ మాలను మంటలో వేసేందుకు తరలి వచ్చిన వారితో ఈ ఊళ్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుతం.. ఈ భారీ భోగి దండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**14 వేల పిడకలతో...**

మరోవైపు.. కాకినాడ జిల్లా పిఠాపురం జై గణేశ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో 14 వేల ఆవు పిడకలతో భోగిమంట వేశారు. ఆలయం నుంచి మేళ తాళాలు, తప్పెడు గూళ్లు, గంగిరెద్దులు, హరిదాసుల సంకీర్తనలతో కోటగుమ్మం సెంటర్ వద్ద భోగి మంట వేశారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ భోగి మంట వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

## ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం : సీపీ సజ్జనార్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడవనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**సీపీ సజ్జనార్ ట్వీట్ ఇదే..**

'మహిళలపై విమర్శ కాదు.. దుష్ప్రచారం నేరం. ప్రజా జీవితంలో విమర్శలు సహజమే. కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు, చరిత్ర హననం, అసభ్య వ్యాఖ్యలు విమర్శలు కావు.. అవి క్రూరత్వం. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితం. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్త కథనాల పేరుతో మహిళలపై దూషణలు అసహ్యకరం. నేడు ప్రతి పనిలో మహిళలు ముందువరుసలో నాయకత్వం వహిస్తున్నారు. పాలన, పోలీసు శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా ప్రజాజీవితంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇల్లు–ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తున్నారు మహిళలు. కనిపించని బాధ్యతలతో కుటుంబాన్ని నడుపుతూ.. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు ప్రగతిపై దాడులే. భారతీయ సంప్రదాయం చెబుతున్న సందేశం ప్రకారం 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' .. మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షం ఉంటుంది. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం. వ్యక్తిగతంగా దెబ్బతీయడం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం. స్పష్టమైన సందేశం ఒక్కటే.. మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇక సహించబోము. ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుంది.. అవమానంతో కాదు' అంటూ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

**- విపిఆర్ నేత్రతో ప్రతి గ్రామంలో కంటి వెలుగులు పంచుతున్నాం - జిల్లా వ్యాప్తంగా ప్రజలకు కంటి పరీక్షలు చేస్తాం - ఏ ఎస్ పేట మండలం మాదరాబాదు, కావలి యడవల్లిలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ప్రారంభం - హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో సంక్షేమం, అభివృధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఏఎస్ పేట మండలం మాదరాబాదు, కావలి యడవల్లిలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్లను వారు ప్రారంభించారు. అలాగే జల్ జీవన్ మిషన్ కింద 22 లక్షలతో చేపట్టిన నీటి వసతి పథకాన్ని మాదరాబాదులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు సేవ చేసేందుకే విపిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. విపిఆర్ నేత్ర కార్యక్రమం ద్వారా ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు, సీతారామపురం, ఉదయగిరిలో 15 వేల మందికి కంటి పరీక్షలు చేసి 8 వేల మందికి ఉచితంగా అద్దాలు అందజేసామన్నారు. అనుభవం ఉన్న ఆనం రామనారాయణ సారధ్యంలో ప్రతి చోటా అభివృధి కనిపిస్తోందని చెప్పారు. ప్రతి వాటర్ ప్లాంట్ మెయింటైన్ తామే నిర్వహిస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో పనులు చేపట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి సూపర్ హిట్ పథకాలను అమలు చేస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ మాదరాబాదు, కావలి ఎడవల్లి గ్రామాల్లో తమ హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. నేడు సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు ట్రూ డౌన్ పేరుతో యూనిట్‌పై 39 పైసలు తగ్గించి 4900 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వ ఆర్థిక విధానాలతో ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని నేడు సీఎం చంద్రబాబు అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం కింద దాదాపు 64 లక్షల మంది విద్యార్థులకు 13000 చొప్పున అకౌంట్లో జమ చేశారన్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు వచ్చిన ఎంతోమందికి విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌లు లబ్ధి చేకూరుస్తాయన్నారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్, జిల్లా పార్టీ ట్రెజరర్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, గిరి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విపిఆర్ అమృత ధారతో గ్రామీణ ప్రాంతాల దాహార్తి తీరుతోంది

**- అనంతసాగరం మండలం ఎగువపల్లిలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం - ఘన స్వాగతం పలికిన స్తానిక ప్రజలు, నాయకులు - విపిఆర్ అమృత ధారతో ఎంపీ వేమిరెడ్డి ప్రజలకు జల దానం చేస్తున్నారు - ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో అనేక గ్రామాల్లో ప్రజల దాహార్తి తీరుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతసాగరం మండలం ఎగువపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ముందుగా గ్రామానికి చేరుకున్న నేతలకు గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. స్థానికంగా 25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో 6 వాటర్ ప్లాంట్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2017 నుంచి ఇప్పటి వరకు పెట్టిన అన్ని ప్లాంట్ల ను నిర్వహిస్తున్నామని వివరించారు. పండుగ పూట ఇళ్లకు వచ్చిన అందరికి ఈ ప్లాంట్స్ ఉపయోగపడతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి చోటా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఆత్మకూరులో 27 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఈరోజు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు ఆత్మకూరు నియోజకవర్గంలో ఈ ఒక్కరోజే ఆరు ప్లాంట్లను ప్రారంభించబోతున్నామన్నారు. ప్రజల తరపున ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విరివిగా నిధులు మంజూరు చేస్తోందని, పల్లె పండుగ ద్వారా 318 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 567 సీసీ రోడ్లకు 36.12 కోట్లకు నిధులు వెచ్చించామన్నారు. గోకులాల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. అనంతసాగరం మండలంలో 79 సిసి రోడ్లకు 5.47 కోట్లు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మెట్టుకూరి కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సునితమ్మ, పార్లమెంటు పార్టీ కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరిరెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరు గేటు సెంటర్లో దాట్ల చక్రవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జి టిడిపి యువ నాయకులు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను నెల్లూరు రూరల్ ముత్తుకూరు గేటు సెంటర్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాట్ల యువ సేన నేతలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏసుపోగు ప్రసాద్, వల్లం విజయ్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ కార్యకర్తలకు ఎప్పుడు అవసరమైన దాట్ల చక్రవర్ధన్ రెడ్డి అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటున్నారన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అడుగు జాడల్లో పయనిస్తూ టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. దాట్ల చక్రవర్ధన్ రెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకట ప్రసాద్, వినుకొండ శశి, సురేంద్రబాబు, గోపి, చిరంజీవి, జస్వంత్, సందీప్, మనీ, మురళి, పెళ్ళూరు సురేంద్ర, మిట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- మర్రిపాడు మండలం రాజుపాలెంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం - సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేస్తాం - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరులో మెట్ట ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డితో కలిసి మర్రిపాడు మండలం రాజుపాలెంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. 10 లక్షల ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిమెంట్ రోడ్ ను ఓపెన్ చేసారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు ఒక అనుభవం ఉన్న నాయకులు ఆనం ఆత్మకూరుకు ఉండటం చాలా గొప్పదన్నారు. ఆయన సారధ్యంలో ఆత్మకూరు అభివృద్ధిలో ముందుకు పోతోందని చెప్పారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్లలో అమలు చేస్తున్నారని వివరించారు. ఆర్థికంగా ఏపీ ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 ప్లాంట్స్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మంచి నీరు అందించే అవకాశం దక్కడం అదృష్టమని చెప్పారు. ఇందుకు సహకరించిన రమణయ్య, కొండయ్య తదితరులను అభినందించారు. ప్లాంట్ నిర్వహణ తమదేనని స్పష్టం చేశారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మర్రిపాడు మండలంలో త్రాగునీరు, సాగునీరుకు ఎప్పుడూ ఇబ్బందులేనని, ఈ మండలంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అప్పట్లో 1600 కోట్లతో సోమశిల కెనాల్స్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారన్నారు. గత 5ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఏం సాధించడానికి సోమశిల ప్రాజెక్ట్ సందర్శన చేపట్టారని ప్రశ్నించారు. మొదటి చెరువుకు నీరునివ్వకుండా చివరి చెరువుకు నీరివ్వాలన్న వికృత ఆలోచన వైసీపీ నాయకుడని చెప్పారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేయొచ్చు అని వైసీపీ నాయకులు నిరూపించారని, సోమశిల నుంచి మొదటి కాల్వ పని చేయకుండానే చివరి చెరువుకి నీళ్లు తీసుకుపోతామన్న ఒక అనాలోచితమైన కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు సీఎం చంద్రబాబు సహకారంతో చేపడుతున్నట్లు వివరించారు. మెట్ట ప్రాంతాల్లో ఎక్కువ నీటి సాంద్రత లేనటువంటి ఈ ప్రాంతం మీద తప్పకుండా ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా పనులు చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి, మంత్రిగా తాను ఈ ప్రాంత అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని వివరించారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేస్తే మన ప్రభుత్వం వడ్డీ కడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సునితమ్మ, రవీంద్ర రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ సేవల బలోపేతానికి బిఎంఆర్ సంస్థల సహకారం

**- పోలీస్ శాఖకు ఐదు బొలెరో నియో వాహనాల అందజేత**


**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పోలీస్ కార్యాలయం నందు ఐదు బొలెరో వాహనాలను కావలి నియోజకవర్గంలోని పోలీసు శాఖ పరిధిలోని స్టేషన్లకు బిఎంఆర్ సంస్థల ద్వారా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మరియు బిఎంఆర్ సంస్థల అధినేత బీద మస్తాన్ రావు యాదవ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, ఐపిఎస్ మరియు సంబంధిత డిఎస్పీలు, సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎంఆర్ సంస్థల అధినేత మరియు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ "అల్లూరు, బోగోలు, దగదర్తి, కావలి రూరల్ సర్కిల్ పరిధిలోని 63 గ్రామ పంచాయతీల్లో దాదాపు 1.85 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇంత విస్తారమైన గ్రామీణ ప్రాంతంలో ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కష్టపడుతోంది." "త్వరితంగా స్పందించేందుకు, దూర ప్రాంతాలకు సులభంగా చేరుకునేందుకు పోలీస్ అధికారులకు వాహనాలు ఎంతో అవసరం అని నేను భావిస్తున్నాను." "మా తమ్ముడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మెల్సీ బీద రవిచంద్రకి, దక్షిణ కోస్తా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఇచ్చిన సూచన మేరకు,



అలాగే నెల్లూరు ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల ఐపీఎస్‌తో చర్చించిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నాం." "పోలీస్ శాఖ సేవలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, బిఎంఆర్ సంస్థలు మరియు మా మిత్రుల సహకారంతో ఐదు బొలెరో నియో వాహనాలను అందజేస్తున్నాము." "ఈ వాహనాలను ఎస్సై అల్లూరు, ఎస్సై బోగోలు, ఎస్సై దగదర్తి, ఇన్స్పెక్టర్ కావలి రూరల్ సర్కిల్, మరియు కావలి రూరల్ ఎస్‌హెచ్‌ఓలకు వినియోగార్థంగా కేటాయించాము." "ప్రజా భద్రత, శాంతి పరిరక్షణలో ముందు వరుసలో నిలిచి సేవలందిస్తున్న పోలీస్ శాఖకు సహకరించడం మా బాధ్యత. భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖకు అవసరమైన ప్రతి విషయంలో బిఎంఆర్ సంస్థలు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తాయి." అని తెలిపారు.

# పార్టీకి అండగా నిలిచిన వారిని గుర్తుంచుకుంటాం - కాకాణి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వెంకటాచలం మండలం, పుంజులూరు పాడులో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు నెల్లూరు జిల్లా వై ఎస్ ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ఉపసర్పంచ్ కీ.శే. మారు రఘురామి రెడ్డి సంవత్సరికం సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాకాణి. రఘురామిరెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమారుడు ఇంద్ర సేనా రెడ్డి నూతనంగా నిర్మించిన అపర కార్యక్రమాల భవనాన్ని వారి కుటుంబ సభ్యులు వైఎస్ ఆర్ సీపీ నాయకులు గ్రామస్థులతో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు,నెల్లూరు జిల్లా వై ఎస్ ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా ఉన్న వ్యక్తి నాకు అత్యంత ఆప్తుడు, కీ.శే. మారు రఘురామిరెడ్డి ఉప సర్పంచ్‌గా గ్రామ ప్రజల సంక్షేమానికి, పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన ఉన్నతమైన వ్యక్తిత్వం, మనస్తత్వం కలిగిన వ్యక్తి, రఘు రామన్న మనకి దూరమై ఒక సంవత్సరం కాలం పూర్తయిందంటే నమ్మలేని పరిస్థితి. ఆయన కలుపుగోలుతనం, మంచితనం కలిగిన వ్యక్తి. రఘు రామన్న జ్ఞాపకార్థం గ్రామస్తులు కర్మ క్రతువులు నిర్వహించు కోవడానికి చక్కటి భవనం నిర్మించిన ఆయన కుమారులు ఇంద్రసేనారెడ్డికి, కుటుంబ సభ్యులకు నా అభినందనలు. మారు ఇంద్రసేనారెడ్డి ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి అవకాశం లేనటువంటి వాటిని గుర్తించి గ్రామానికి అవసరమైన టువంటి కర్మ క్రతువులు చేసుకునేందుకు చేసుకునేందుకు భవనాన్ని నిర్మించడం ఎంతో ఉపయోగకరం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చడానికి రఘురామన్న సేవలు మర్చిపోలేనివి. రఘు రామన్న ఆశీస్సులతో ఆయన కుటుంబ సభ్యులు మరింత అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థిస్తున్నా. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరిని భౌతికంగా మన మధ్య లేకపోయినా మా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజలందరికీ అండగా ఉంటుందని మనవి చేసుకుంటూ సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేస్తున్నాను.

# డిసిఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దాట్ల చక్రవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు, సేవా కార్యక్రమాలు

## - నెల్లూరులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అభిమానులు - ప్రగతి ఛారిటీస్‌లో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ - చక్రవర్ధన్ రెడ్డి తల్లి సుశీల చేత కేక్ కట్ చేయించిన అభిమానులు - కోటంరెడ్డి సోదరుల ఆశీస్సులు కొనసాగాలని ఆకాంక్ష














**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ యువనేత, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంఛార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం నెల్లూరులో ఘనంగా జరిగాయి.

ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు సంబరాలు చేయడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి చక్రవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. డిసిఆర్ యువసేన ఆధ్వర్యంలో వందలమంది అభిమానులు నగరం లోని ఇస్కాన్ సిటీ నుండి అయ్యప్పగుడి వద్ద నున్న ప్రగతి ఛారిటీస్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ప్రగతి ఛారిటీస్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తల్లి సుశీల ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అభిమానులు తీసుకొచ్చిన భారీ కేకును మనుమరాలితో కలిసి కట్ చేసి కుమారుడు చక్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ అనంతరం ప్రగతి ఛారిటీస్‌లోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం సుశీల మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు చక్రవర్ధన్ రెడ్డిపై అభిమానంతో సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆశీస్సులు ఉండబట్టే తన కుమారుడు ఈ స్థాయిలో ఉన్నాడని, భవిష్యత్తులో కూడా కోటంరెడ్డి సోదరులు ఆశీస్సులు తన బిడ్డకు ఉండాలని పేర్కొన్నారు.

# నెమలి పింఛంపై డిఆర్డిఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి చిత్రం

## - గిన్నిస్ బుక్ రికార్డ్ హోల్డర్ అమీర్ జాన్ ప్రతిభను ప్రశంసించిన సతీష్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారత రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ షేక్ అమీర్ జాన్ నెమలి పింఛంపై సతీష్ రెడ్డి చిత్రాన్ని చిత్రీకరించి తన అద్భుత నైపుణ్యంతో అబ్బుర పరిచారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని షేక్ అమీర్ జాన్ డాక్టర్ సతీష్ రెడ్డిని నెల్లూరు లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నెమలి పింఛంపై తాను చిత్రించిన సతీష్ రెడ్డి చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. ప్రకృతి సిద్ధమైన నెమలి పింఛంపై ముఖ కవళికలు స్పష్టంగా కనిపించేలా "యాకర్లికు పెయింటింగ్‌తో అమీర్ జాన్ గీసిన ఈ చిత్రం అతని చిత్రలేఖనా ప్రతిభకు అద్దం పట్టేలా ఉంది.

శాస్త్ర సాంకేతిక రంగంలో దేశానికి సతీష్ రెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా ఒక కళాకారుడిగా తన వంతు గౌరవాన్ని ఈ విధంగా ప్రకటించానని అమీర్ జాన్ తెలిపారు. అతి సూక్ష్మ మైన నెమలి పింఛంపై ఇంతటి అందమైన చిత్రాన్ని గీసిన అమీర్ జాన్ ప్రతిభను డాక్టర్ సతీష్ రెడ్డి కొనియాడారు. గిన్నిస్ రికార్డు గ్రహీత అయిన అమీర్ జాన్ ఇలాంటి మరెన్నో అద్భుత కళాఖండాలను సృష్టించాలని డాక్టర్ సతీష్ రెడ్డి ఆకాంక్షించారు.

# కూటమి పాలన పీడ విరుగుడు

## కావాలి - కాకాణి పూజిత





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ముందు భోగి పండుగ సందర్భంగా భోగిమంట వేసి చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తాలూకా చీకటి జీవోలు భోగిమంటలలో వేసి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి మరియు నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలియజేసిన రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏటా పనికిరాని వస్తువులు, వృధా సామాగ్రి భోగిమంటలో వేసి భోగి పీడ విరుగుడు అయిందని పేర్కొనడం ఆనవాయితీ. చంద్రబాబు చీకటి జీవోలను ఈ సంక్రాంతి సందర్భంగా భోగిమంటలో వేసి కూటమి ప్రభుత్వ పీడనుండి ప్రజలకు విముక్తి కలగాలని కోరుకుంటున్నాం. చంద్రబాబు ప్రభుత్వం గత ఏడాది పొడుగునా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి అనేక పనికిమాలిన ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేశారు. ప్రజలకు హాని కలిగించే దిక్కుమాలిన జీవోలను భోగిమంటలలో వేసి నిరసన తెలియజేస్తున్నాం. సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఈ సంక్రాంతి నుండి అయినా చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం. జగనన్న ఎంతో కష్ట పడి దేశ చరిత్రలో ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే చంద్రబాబు వాటిని అమ్మేయాలని చూడటం దుర్మార్గం. చంద్రబాబు బుద్ధి మార్చుకొని పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం కాకుండా పేద ప్రజలకు మంచి వైద్య మందేలా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాం. మా నాయకుడు జగనన్నకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేస్తున్నాము.

# సంపాదకీయం

## బెంగాల్‌లో బీజేపీ గెలవగలదా

పాత ఏడాది చివరి ఘడియల్లోనూ కొత్త ఏడాది ఆగమిస్తున్న వేళ చాలా మంది రాజకీయనాయకులు తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని భావిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా భిన్నమైన వ్యక్తి. ఆయన తరహాయే వేరు. డిసెంబర్ 31న ఆయన పశ్చిమబెంగాల్‌లో ఉన్నారు. మరో రెండు నెలల్లో రానున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు తమ పార్టీ నేతలను ఆయన సమాయత్తం చేశారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల కౌన్సిలర్లు, పార్టీలో కీలక పదవుల్లో ఉన్నవారితో ఆయన సమాలోచనలు జరిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల మ్యాప్ లను ప్రదర్శించి, 294 స్థానాలకు గాను 162 స్థానాల్లో పార్టీ గెలిచే అవకాశాలున్నాయని, 49 స్థానాల్లో హోరాహోరీ పోరాడవలసి ఉంటుందని, 83 స్థానాల్లో బలహీనంగా ఉన్నామని వెల్లడించారు. పోలింగ్ బూత్‌ల వారీ వివరాలు, జిల్లా నివేదికలు, గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా సమీక్షలు నిర్వహించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి, ఏఏ జోన్లలో ఏ స్థాయిలో ప్రచారం నిర్వహించాలో సూచించారు. కేంద్ర హోం మంత్రి పర్యటనతో ఈ జనవరి 17, 18 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనకు రంగం సిద్ధమయింది. రెండు రోజులు సుడిగాలి పర్యటన జరిపే మోదీ జనవరి 18న హౌరాలో భారీ ర్యాలీనుద్దేశించి ప్రసంగించనున్నారు. బిహార్ ఎన్నికల తర్వాత మోదీ, అమిత్ షా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న ఎన్నికలు పశ్చిమబెంగాల్‌వే, సందేహం లేదు. ప్రతి ఎన్నికనూ జీవన్మరణ సమస్యగా తీసుకునే ఈ నేతలు బెంగాల్‌లో ఈసారి సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధపడుతున్నారు. బెంగాల్ ఎన్నికలు సాధారణమైనవి కావని వారికి తెలుసు. తమిళనాడు, కేరళలో బలం పుంజుకోవడం, అస్సాం, పుదుచ్చేరిలో ఉన్న ప్రభుత్వాలను కాపాడుకోవడం కంటే పశ్చిమబెంగాల్‌లో అధికారాన్ని తృణమూల్ కాంగ్రెస్ నుంచి హస్తగతం చేసుకోవడమే చాలా చాలా ముఖ్యం. గత 14 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీని గద్దెదించడమే ధ్యేయంగా బీజేపీ పావులు కదుపుతోంది. అక్కడ వామపక్షాలకు కానీ, కాంగ్రెస్‌కు కానీ కాషాయ పార్టీ ధాటిని సమర్థంగా ఎదుర్కొనే శక్తి లేదు. ఒక్క మమతా బెనర్జీని దెబ్బతీస్తే బెంగాల్‌లో తమకు తిరుగులేదని బీజేపీ నేతలు భావిస్తున్నారు. గత 14 ఏళ్లలో బెంగాల్‌లో స్త్రీలపై జరిగిన అత్యాచారాలు, అవినీతి, ఇతర అక్రమాల చిట్టా విప్పడం, ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోవడం, పెద్ద ఎత్తున బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతించి ఓటర్ల జాబితాలో చేర్పించారని ఆరోపించడం... ఇత్యాది ఆయుధాలు బీజేపీ వద్ద ఎన్నో ఉన్నాయి. సరిపోతాయా? బెంగాల్‌లో మమతా బెనర్జీ అనే బెబ్బులిని బంధించేందుకు ఇవేవీ సరిపోవని మోదీ, షాకు తెలియనిది కాదు. మోదీ వర్సెస్ దీదీగా సాగుతున్న ఈ ఎన్నికలు ప్రధానంగా బీజేపీ, దాని వ్యతిరేక శక్తుల మధ్య జరుగుతున్నాయి. మోదీ?షా ఆకర్షణ పూర్తిగా పనిచేయని రాష్ట్రాల్లో బెంగాల్ ప్రధానమైనది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలు కాంగ్రెస్‌ను, ఆ తర్వాత దాదాపు మూడున్నర దశాబ్దాలు వామపక్షాలను ఆదరించిన బెంగాల్ ప్రజలు, తృణమూల్ కాంగ్రెస్‌ను ఆదరించారే కాని బీజేపీని దరి చేర్చుకునేందుకు అంత ఉత్సుకత ప్రదర్శించలేదు. నిజానికి పశ్చిమబెంగాల్‌లో వామపక్షాల ధాటిని ఎదుర్కొని ఎర్రసేనతో ఉగ్రంగా తలపడి, అనేక హింసాత్మక దాడులను ఎదుర్కొన్న మమతా బెనర్జీని కాంగ్రెస్ దరి చేర్చుకోలేకపోయింది. ఆమె పార్టీని మిత్రపక్షంగా బీజేపీ కాపాడుకోలేకపోయింది. పీవీ నరసింహారావు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మమతా బెనర్జీ 1997లోనే స్వంత పార్టీని ఏర్పాటు చేశారు. వాజపేయి ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మన్మోహన్ ప్రభుత్వంలోనూ రైల్వే మంత్రిగా ఉన్నారు. తొలుత లోక్ సభ ఎన్నికల్లో, తర్వాత స్థానిక ఎన్నికల్లో వామపక్షాలను ఊడ్చివేసిన మమత 2011 అసెంబ్లీ ఎన్నికల్లో 34 ఏళ్లుగా ఉన్న లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దెదించి చరిత్ర సృష్టించారు. సాదాసీదా ముతక చీర, స్లిప్పర్లు ధరించి ప్రజల మధ్య సామాన్యురాలిగా సంచరించే మమతా బెనర్జీని గద్దెదించేందుకు బీజేపీ ఇవాళ సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగిస్తోంది. 2014లో కేంద్రంలో నరేంద్రమోదీ హిందూ హృదయ సమ్రాట్‌గా అడుగు పెట్టిన తర్వాతే పశ్చిమబెంగాల్‌లో ప్రవేశించేందుకు బీజేపీ సాహసంతో అడుగులు ముందుకు వేసింది. వామపక్షాల, కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా పడిపోవడం, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుండడం ఇందుకు తోడ్పడుతోంది. బెంగాల్‌లో ముస్లింలు 30 శాతం పైగా ఉండడం, బీజేపీ కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగం వ్యూహాత్మకంగా మమతా బెనర్జీని హిందూ వ్యతిరేకశక్తిగా చిత్రించడం, స్థానిక నాయకులను ప్రోత్సహించడం వల్ల ఆ పార్టీ కొంత బలం పుంజుకుంది. గత పదేళ్లలో ఇతర రాష్ట్రాల్లో పొందిన వ్యాప్తితో పోలిస్తే బెంగాల్‌లో బీజేపీ వ్యాప్తి తక్కువే. తనకు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ పుంజుకుంటోందని తెలిసిన తృణమూల్ భారీ ఎత్తున సంక్షేమ పథకాలను, నగదు బదిలీని చేపట్టింది. బెంగాలీ ఉప జాతీయ వాదాన్ని రెచ్చగొట్టి బీజేపీని స్థానిక సంస్కృతిని వ్యతిరేకించే పార్టీగా చిత్రించింది. రవీంద్రుడు వంటి సాంస్కృతిక చిహ్నాలను ఉపయోగించుకుని హిందూ జాతీయవాదం స్థానిక అస్తిత్వానికి వ్యతిరేకమనే భావన కల్పించేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో బీజేపీ మతతత్వానికి తాను వ్యతిరేకమంటూ దాదాపు 30 శాతం ఉన్న ముస్లిం ఓట్లను సంఘటితం చేసుకోగలిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బలమైన కేడర్‌ను నిర్మించుకుని బీజేపీ చొచ్చుకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోంది. అయినప్పటికీ బెంగాల్‌లో బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. బెంగాల్‌లో ఆరెస్సెస్ శాఖలూ విస్తరిస్తున్నాయి.

# వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గనగల్ల రామరాజు

### - జిల్లా అధ్యక్షుడు కేకే రాజుకు కృతజ్ఞతలు తెలిపిన రామరాజు
### - మాజీ ఎమ్మెల్యే వాసుపల్లితో కలిసి సత్కరించిన దక్షిణ వైసీపీ శ్రేణులు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జిల్లా ప్రధాన కార్యదర్శిగా గనగల్ల రామరాజు నియమితులైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కే.కే రాజు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. దక్షిణ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌తో కలిసి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ రామరాజును అభినందిస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన వారికి వైసీపీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుడుగా రామరాజుకి వైసిపి సముచిత స్థానం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో విశాఖలో వైసిపి జెండా ఎగరవేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేసిన మేలును ప్రతి ఇంట తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. గనగల్ల రామరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా వినియోగించుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన రామరాజు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కేకే రాజుకి, పేదల పెన్నిధి దక్షిణ నియోజకవర్గ ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిరంతరం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిపిన్ జైన్, వైసీపీ నాయకులు జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, స్టేట్ అనుబంధ సంఘాల సెక్రటరీలు సాగర్, ఈతలపాక విజయ్, చోడిపల్లి శివ, చేపల నూకరాజు( బుడ్డి) తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో సంక్రాంతి జరుపుకోండి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రజలు తమ తమ ఇళ్ల వద్ద కుటుంబాలతో కలిసి సంక్రాంతి వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ యువత కోడిపందాలు, గ్యాంబ్లింగ్, పేకాట శిబిరాలు అంటూ వెళితే కేసులు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణ భగవాన్ హెచ్చరించారు. సంక్రాంతికి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తమ తమ ఇళ్ల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సీసీ కెమెరాల భద్రత, పోలీస్ సహాయం పొందాలన్నారు. ప్రయాణాల్లో నగలు నగదుపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కృష్ణ భగవాన్ తెలిపారు.

# అనాధ మృతదేహానికి పోలీసు - స్వచ్ఛంద సంస్థల సంయుక్త కృషి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో అనాథ మృతదేహం కనుగొనబడిన వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ టి.లక్ష్మణరావు, అక్కడి సిబ్బందితో కలిసి కెజీహెచ్‌కు తరలించారు. తర్వాత 29వ వార్డు మాజీ కార్పొరేటర్ బుద్దల అనురాధ తన స్వంత నిధులతో 'అవర్ హ్యాండ్స్ ట్రస్టు ప్రతినిధి పిల్లి గోవిందరాజు సహాయంతో కాన్వెంట్ జంక్షన్‌లోని చావుల మదుము స్మశానవాటికకు దాన్ని తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పోలీసు అధికారి లక్ష్మణరావు త్వరిత స్పందనకు ప్రశంసలు అందుతున్నాయి. మాజీ కార్పొరేటర్ బుద్దల అనురాధ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పిల్లి గోవిందరాజు స్మశాన వాటికి ఇంచార్జ్ ప్రసన్నకుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనాధలకు అంతిమ సేవలు అందించడంలో సమాజ సేవకులు ముందుండటం గొప్ప విషయమని స్థానికులు చెబుతున్నారు.



# సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి ఉత్సవాలు జరపాలి

### - వేడుకల్లో డిసిసిబి చైర్మన్ బాబు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తెలుగువారి సాంప్రదాయం ఉట్టి పడేలా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. మంగళవారం పెద్దాపురం నియోజకవర్గంలోని ఉండూరు గ్రామంలో గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లులు పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

కార్యక్రమనికి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీనటి కోర్ట్ మూవీ హీరోయిన్ "శ్రీదేవి" అలియాస్ జాబిల్లి పాల్గొని ప్రజలందరినీ ఉర్రూతలూగించి ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, పట్టణాల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవం గా జరుపుకుంటున్నారన్నారు. మన తెలుగు సాంప్రదాయాలు ప్రతి ఒక్కరు చాటి చెప్పే విధంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బోగి మంటలు, హరిదాసులు ఆకాట్టుకోగా రంగవల్లుల పోటీల్లో మహిళలు పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకల్లో సీఐ ఏ కృష్ణ భగవాన్, జనసేన పార్టీ ఎంపీటీసీ సలాది తాతాజీ, సోసైటీ చైర్మన్ బచ్చులా జిమ్మి,, కొప్పుల వాసు, పోలినటి గౌతమ్, బచ్చులా గంగాధర్, కొప్పిరెడ్డి వీరాస్వామి, ఉభయ గోదావరి జిల్లలా కోర్డినేటర్ కొప్పిరెడ్డి భద్రం, కొప్పిరెడ్డి నాగబాబు, ఎర్రంశెట్టి శివ, మడగల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ జోన్ నూతన కార్యాలయానికి స్థల పరిశీలన చేసిన జీవీఎంసీ కమిషనర్




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ వెస్ట్ జోన్ నూతన కార్యాలయం నిర్మించేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం నగరంలోని ఐ.టి.ఐ. జంక్షన్, గోపాలపట్నం చేపల బజారు, సింహాచలం రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలోని స్థలాలను వెస్ట్ జోన్ జోనల్ కమీషనర్ బి.రాముతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు జీవీఎంసీ 8 జోనులను 10 జోనులుగా మార్పు చేసిందని, అందులో భాగంగా ప్రస్తుతం జ్ఞానపురం వద్ద వున్న వెస్ట్ జోన్ ప్రజలకు అందుబాటులో లేనందున వెస్ట్ జోన్ కార్యా లయం నూతనంగా నిర్మించేందుకు ఐ.టి.ఐ. జంక్షన్ వద్ద 4500 చదరపు అడుగులు, గోపాలపట్నం చేపల బజార్ వద్ద 2500 చదరపు అడుగులు, సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద 9000 చదరపు అడుగులు కలిగిన స్థలాలను పరిశీలించామని తెలిపారు. ఈ మూడు ప్రాంతాలకు సంబంధించి ఒక చోట వెస్ట్ జోన్ కార్యాలయం నిర్మించేందుకు అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, డిసిపి రామమోహన్, ఎసిపి రామలింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు




**ఉప్పాడ, (రాజధాని వార్తలు):** 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల భాగంగా ఉప్పాడలోని ఆటో డ్రైవర్ల కోసం రవాణా శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కే. శ్రీధర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ శిబిరాన్ని కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 125 మంది ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని సందర్శించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం.హరినాథ్ రెడ్డి, డి.కాశి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ రహదారులపై ప్రయాణించే వాహనదారులు వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలాని, డ్రైవింగ్ సమయంలో అప్రమత్తత అత్యంత ముఖ్యమని, డ్రైవర్ భద్రతతో పాటు ప్రయాణికుల భద్రతకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగితే, గాయపడిన వారిని సమయానుకూలంగా ఆసుపత్రికి తరలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డా.పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సంక్షేమానికి నిరంతరం కృషి

### - కొత్త బెల్లం... అప్పన్న క్యాలెండర్లు - 4వ రోజు సంక్రాంతి కానుకలు అందించిన గంట్ల - జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జర్నలిస్టుల సంక్షే మానికి తన పరిధి మేరకు నిరంతరం కృషి చేయడం జరుగు తుందని, అలాగే సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సంక్రాంతి పర్వదినాన్ని జర్నలిస్టులంతా ఆనందమయంగా జరుపుకోవాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆకాంక్షిం చారు. పెద్ద పండుగ సందర్భంగా 4వ రోజు మంగళవారం కూడా అక్కయ్యపాలెంలోని ఒక ప్రయివేటు కార్యాలయంలో జర్నలిస్టులకు గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా కానుకలు అందజేశారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ఒక్కొక్కరికి మూడు కేజీలు కొత్తబెల్లం, సింహాచలం అప్పన్న అలంకరణలతో కూడిన 2026 క్యాలెండర్, అలాగే ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా తన సొంత నిధులతోనే ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రసాయనాలు మిళితం కాని 1500 కేజీల బెల్లం పూజాది కార్యక్రమాలకు వినియోగించుకునే విధంగా జర్నలిస్టులకు అందజేస్తున్నామన్నారు. అలాగే సింహాద్రినాధుడు అలంకరణలతో కూడిన క్యాలెండర్ అందజేశామన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని గంట్ల శ్రీనుబాబు చెప్పారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇళ్ల స్థలాలు పెన్షన్ అమలుతో పాటు 11 డిమాండ్లతో ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. అలాగే సంక్రాంతి తర్వాత మరోసారి ముఖ్యమంత్రిని కలిసి జర్నలిస్టు సమస్యలపై తమ యూనియన్ ద్వారా విన్నవించడం జరుగుతుందన్నారు. పలు సమస్యలు పరిష్కారానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

# అనిల్ రావిపూడి.. తారక్‌తో సినిమా ఎందుకు సెట్ అవ్వలేదు?





టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా డైరెక్టర్ అనిల్ రావిపూడి పేరు మారుమోగిపోతోంది. మెగాస్టార్ చిరంజీవితో ఆయన తీసిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా థియేటర్ల వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే బుక్ మై షోలో ఈ సినిమా 10 లక్షలకంటే ఎక్కువ టికెట్లు అమ్ముడై సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం వినోదాన్ని మాత్రమే నమ్ముకుని వరుసగా 9 హిట్లు కొట్టిన అనిల్ రావిపూడి, తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒక 'సక్సెస్ ఫుల్ బ్రాండ్'గా మారిపోయారు. అపజయం అనేది లేకుండా దూసుకుపోతున్న అనిల్, ఒకవైపు కమర్షియల్ హిట్లు కొడుతూనే మరోవైపు టాలీవుడ్ అగ్ర హీరోలతో పనిచేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే మహేష్ బాబుతో 'సరిలేరు నీకెవ్వరు' వంటి బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఆయన, బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో నిరూపించారు. అయితే, ప్రతి దర్శకుడికి ఒక డ్రీమ్ హీరో ఉన్నట్లే, అనిల్ రావిపూడికి కూడా యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో ఒక భారీ ప్రాజెక్ట్ చేయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించి గతంలో ఒక ఇంటర్వ్యూలో అనిల్ కొన్ని ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నారు. నిజానికి జూనియర్ ఎన్టీఆర్‌తో ఒక ప్యాన్ ఇండియా మూవీ చేయాలని తాను రెండు మూడు సార్లు ప్రయత్నించినట్లు ఆయన వెల్లడించారు. తారక్ అంటే తనకు చాలా ఇష్టమని, ఆయనను ఎగ్జైట్ చేసేలా ఒక అదిరిపోయే కథ కూడా సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. కానీ కొన్ని ప్రాక్టికల్ కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్ పైకి వెళ్లలేకపోయింది. ఒక ప్యాన్ ఇండియా సినిమా తీయాలంటే దానికి తగ్గ స్కేల్, పర్ఫెక్ట్ వరల్డ్ క్రియేషన్ ఉండాలని అనిల్ రావిపూడి నమ్ముతారు. కేవలం అనుకుంటే సరిపోదని, నేషన్ వైడ్ ఆడియన్స్‌కు నచ్చేలా కంటెంట్ ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తాను ఉన్న ఫేజ్‌లో చాలా కంఫర్టబుల్‌గా ఉన్నానని, భవిష్యత్తులో ఖచ్చితంగా తారక్‌తో పాటు మిగతా స్టార్ హీరోలందరితో సినిమాలు చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్ పెరిగినప్పుడు దానికి తగ్గట్లుగా కొత్త కథలతో వస్తానని ప్రామిస్ చేశారు. ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్ గారు' సక్సెస్‌తో అనిల్ రావిపూడి రేంజ్ మరింత పెరిగింది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవిని వింటేజ్ లుక్‌లో చూపిస్తూనే, తన మార్క్ కామెడీతో మ్యాజిక్ చేశారు. విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్ నయనతార హీరోయిన్‌గా ఉండటం సినిమాకు పెద్ద ప్లస్ అయింది. ఈ సినిమా ఇస్తున్న బూస్ట్‌తో, అనిల్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. రాజమౌళి తరువాత 100% సక్సెస్ రేటుతో అనిల్ రావిపూడి టాప్‌లో నిలిచారు. త్వరలోనే ఎన్టీఆర్‌కు సరిపోయే ఒక వైల్డ్ స్క్రిప్ట్‌తో ఆయన ముందుకు వచ్చే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సంక్రాంతి సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద 'ఎంఎస్‌జి' హవా కొనసాగుతుండటంతో, అనిల్ రావిపూడి తన తదుపరి ప్లాన్స్ ఎప్పుడు అనౌన్స్ చేస్తారో అని అందరూ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# ప్రైవసీ లీక్.. ఫోటోగ్రాఫర్లపై కృతి చిర్రు బుర్రు



బాలీవుడ్‌లో స్టార్ స్టాటస్ దిశగా దూసుకెళ్లిన కృతి సనన్ ఇటీవల వ్యక్తిగత వ్యవహారాల కారణంగా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తోంది. కృతి ఎయిర్‌పోర్ట్ వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీసింది. తన సోదరి నుపుర్ సనన్ పెళ్లి వేడుకల కోసం ఉదయపూర్ వెళ్తున్న క్రమంలో జరిగిన ఒక సంఘటనపై నెటిజన్లు, సెలబ్రిటీలు ప్రైవసీ గురించి గళమెత్తుతున్నారు. ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కొద్దిరోజులుగా తన సోదరి నుపుర్ సనన్ వివాహ వేడుకల హడావుడిలో ఉన్న కృతి సనన్, ఎయిర్‌పోర్ట్‌లో తన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఫోన్‌లో ఏదో వ్యక్తిగతమైన విషయంలో కాస్త భావోద్వేగానికి లోనయ్యారు. ఆ సమయంలో స్టిల్ ఫోటోగ్రాఫర్లు ఆమెను చుట్టుముట్టి ఫోటోలు తీయడానికి ప్రయత్నించారు. అది నచ్చని కృతి చాలా అసహనానికి, కోపానికి గురయ్యారు. అయితే కృతి విముఖత వ్యక్తం చేసినా, ఈ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కృతికి చాలామంది సహచరులతో పాటు నెటిజనుల మద్ధతు దక్కింది. సెలబ్రిటీలైనా సరే వారికి కూడా వ్యక్తిగత భావోద్వేగాలు ఉంటాయి. కుటుంబ వేడుకల సమయంలో ఇలా కెమెరాలతో వెంటపడటం సరికాదు అంటూ ఫోటోగ్రాఫర్లపై విరుచుకుపడ్డారు. గతంలో ఆలియా భట్, అనుష్క శర్మ కూడా ఇటువంటి ప్రైవసీ భంగంపై తీవ్రంగా స్పందించారు. అయితే కొందరు మాత్రం పబ్లిక్ ఫిగర్ విషయంలో ఇవన్నీ తప్పవు అని వాదిస్తున్నారు. నుపుర్ సనన్ తన ప్రియుడు స్టెబిన్ బెన్‌ని ఉదయపూర్‌లోని ఓ విలాసవంతమైన వేడుకలో పెళ్లాడారు. అయితే కృతికి సంబంధించిన ఈ లీక్డ్ వీడియో మూమెంట్ వైరల్ అవ్వడం తనను మరింత కలవరపెట్టింది. నిజానికి కృతి సనన్ ప్రశాంత స్వభావం ఉన్న అమ్మాయి. సహజంగా కోపం రాదు. కానీ తన కుటుంబానికి సంబంధించిన విషయంలో ప్రైవసీ దెబ్బతిన్నప్పుడు ఆమె కోపం అదుపు తప్పింది. సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలను ఇలా కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పెట్టడం సరైనదేనా? ప్రజలే దీనికి సమాధానం చెప్పాలి. కృతి సనోన్ టాలీవుడ్ బాలీవుడ్‌లో ప్రముఖ నటి కాగా, నుపుర్ సనన్ టాలీవుడ్‌లో రవితేజ సరసన టైగర్ నాగేశ్వరరావు అనే చిత్రంలో నటించింది.

# దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌కి సర్వం సిద్ధం.. కానీ!





ఈ మధ్యకాలంలో సినిమా, రాజకీయ, క్రికెట్ రంగాలకు చెందిన ప్రముఖుల బయోపిక్స్‌ను తెరపైకి తీసుకొస్తూ మనకు తెలియని ఎన్నో విషయాలను ఈ సినిమాల ద్వారా తెలియజేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా చారిత్రక అంశాలను కూడా తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే ఇప్పుడు ఏకంగా భారతీయ సినిమా పితామహుడైన దుండిరాజ్ గోవింద్ ఫాల్కే బయోపిక్‌ను తెరపైకి తీసుకురాబోతున్నారు. భారతీయ సినీ నిర్మాత, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయితగా పేరు దక్కించుకున్న ఈయన దాదాసాహెబ్ ఫాల్కేగా ప్రసిద్ధి చెందారు. ముఖ్యంగా 1913లో తన మొదటి సినిమా తీసిన ఈయన.. తన జీవిత కాలంలో 95 ఫీచర్ ఫిలిమ్స్ నిర్మించి పేరు దక్కించుకున్నారు.

చాశ్రీంశీ =ముఃు – 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ

ఇక ఈయన పేరు మీద గానే సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అతి తక్కువ మందికి మాత్రమే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందిస్తూ వారికంటూ ఒక స్థానాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ నేపథ్యంలోనే బాలీవుడ్‌లో ఈ దాదాసాహెబ్ ఫాల్కే జీవిత కథ ఆధారంగా బయోపిక్‌ను తెరకెక్కించడానికి సిద్ధం అయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ. నిజానికి ఈ సినిమా స్క్రిప్ట్ ఎప్పుడో మొదలయ్యింది. కానీ కొన్ని కారణాల వల్ల స్క్రిప్ట్ ప్రక్రియ ఆగిపోవడంతో అభిమానులు కూడా కాస్త నిరాశ వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. రాజ్ కుమార్ హిరానీ, అమీర్ ఖాన్‌ల సహకారం తిరిగి పట్టాలపైకి వచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు సోషల్ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా దాదాసాహెబ్ ఫాల్కే జీవితం గురించి చెబుతూనే సమకాలీనంగా ప్రేక్షకులకు అనిపించాలని అమీర్ ఖాన్ భావిస్తున్నారట. అందులో భాగంగానే ఇప్పటి నేటివిటీకి తగ్గట్టుగా సినిమాను రూపొందించాలని అమీర్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ భావిస్తున్నారు. ఇక అన్నీ అనుకున్నట్లు జరిగితే మార్చి నుండి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సున్నితమైన స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్ర బృందం చాలా జాగ్రత్తగా ముందుకు వెళుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా రాజ్ కుమార్ హిరానీ చివరిగా షారుక్ ఖాన్ తో ఢంకీ సినిమా చేశారు. అయితే ఈ సినిమాకి సోషల్ మీడియాలో వచ్చిన అభిప్రాయాలను ఆయన దృష్టిలో పెట్టుకొని.. ఇకపై సోషల్ మీడియాలో చర్చలకు ఛాన్స్ ఇవ్వకుండా ఈ సినిమాను తెరకెక్కించాలని భావిస్తున్నారట. మరొకవైపు అమీర్ ఖాన్ కూడా ఈ సినిమాపై ఎటువంటి విమర్శలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా అమీర్ ఖాన్, హిరానీ గతంలో పీకే, 3 ఇడియట్స్ వంటి బ్లాక్ బాస్టర్ విజయాలను అందిం చారు. ఈ నేపథ్యంలోనే మళ్లీ ఇద్దరి కాంబినేషన్లో ఈ బయోపిక్ రాబోతుండడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా రాజకుమారి హిరానీ సున్నితమైన విషయాలను తెరపై చూపించేటప్పుడు తరచూ వివాదాలు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు ఒక బయోపిక్ కాబట్టి.. ఏదైనా తప్పు జరిగితే విమర్శలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందనే వార్తలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ప్రస్తుతం వీరిద్దరూ 3 ఇడియట్స్ సీక్వెల్ పై పనిచేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తవ్వగానే తిరిగి దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ను ప్రారంభించనున్నట్లు సమాచారం.

# పరాశక్తిపై పెరుగుతున్న వివాదం.. స్పందించిన దర్శకురాలు!



మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్. విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే శివ కార్తికేయన్.. తాజాగా మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ముఖ్యంగా ఈ సినిమా ఇప్పటివరకు తీసిన చిత్రాల కంటే భిన్నం అనే చెప్పాలి. ఎందుకంటే 1965లో తమిళనాడులో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. హిందీ వ్యతిరేక నిరసన నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. అంటే నిజ జీవిత సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ సినిమా ఇప్పుడు విమర్శలు ఎదుర్కోవడం గమనార్హం. ఈ సినిమా డిజాస్టర్ అని కొంతమంది కామెంట్లు చేస్తున్నారు.. అంతేకాదు ఈ చిత్రాన్ని బ్యాన్ చేయాలి అని తమిళనాడు యూత్ కాంగ్రెస్ ఆడియన్స్‌కి పిలుపునిచ్చారు. వాస్తవానికి ఈ సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా.. కొంతమంది కావాలనే నెగిటివ్ రుద్దుతున్నారని, సినిమాపై దుష్ప్రచారం చేస్తున్నారు అని చిత్ర బృందం ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాదు రోజురోజుకీ విమర్శలు పెరిగిపోవడం.. వివాదం ముదురుతున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర దర్శకురాలు సుధా కొంగర ఒక ఇంటర్వ్యూలో పాల్గొని ఊహించని కామెంట్లు చేసింది. లేడీ డైరెక్టర్ సుధా కొంగర దర్శకత్వంలో శ్రీ లీల హీరోయిన్గా వచ్చిన చిత్రం పరాశక్తి. జనవరి 10వ తేదీన కోలీవుడ్‌లో ఈ సినిమా విడుదలయ్యింది. తెలుగులో జనవరి 10వ తేదీన డబ్బింగ్ తెలుగు వెర్షన్లో రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ ఇక్కడ ది రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలు ఉండడంతో థియేటర్లు దొరక్క తమ ఆలోచనను విరమించుకున్నారు. జనవరి 23న ఈ సినిమా రిలీజ్ చేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇకపోతే కోలీవుడ్లో విడుదలైన ఈ సినిమాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ముఖ్యంగా హీరో విజయ్ అభిమానులే ఈ సినిమాను ఉద్దేశపూర్వకంగా నెగిటివ్ చేస్తున్నారని.. ఈ చిత్ర నిర్మాతలలో ఒకరైన రామనాథ్ ప్రత్యక్షంగా ఆగ్రహం వ్యక్తం చేయగా.. ఇప్పుడు తాజాగా దర్శకురాలు సుధా పరోక్షంగా అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. సుధా కొంగర ఒక హాలీవుడ్ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నేను దర్శకత్వం వహించిన పరాశక్తి సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చినా ఇబ్బందులు తప్పలేదు. నిజానికి ఒక సినిమాను ప్రేక్షకులకు అందించడం ఎంత కష్టంగా మారింది అంటే.. ఆ సినిమా బాగున్నా సరే నెగటివ్ స్ప్రెడ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్నో సవాళ్లు దాటి ఆడియన్స్ ముందుకు వచ్చిన ఆ సినిమాకి ప్రాణం లేకుండా చేస్తున్నారు. ఈ సంక్రాంతికి మా పరాశక్తి మరింత ఆదరణ సొంతం చేసుకుంటుందని ఆశిస్తున్నాను. ఇకపోతే ఈ సినిమాకి ఒక వర్గానికి చెందిన అభిమానుల వల్లే మాకు ఈ ఇబ్బందులు.. ఫేక్ ఐడీలతో మాపై దారుణమైన పోస్టులు పెడుతూ నెగెటివిటీ క్రియేట్ చేస్తున్నారు. అయితే ఇదంతా ఎవరు చేస్తున్నారో కూడా మాకు బాగా తెలుసు అంటూ అసహనం వ్యక్తం చేసింది సుధా కొంగర. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఏది ఏమైనా అటు విజయ్ అభిమానులు ఇటు తమిళనాడు కాంగ్రెస్ యూత్ కావాలనే ఈ సినిమాను తప్పుదోవ పట్టిస్తున్నారు అంటూ ఇన్ డైరెక్ట్‌గా స్పందించింది సుధా కొంగర.

# రూ.900 కోట్ల దోపిడీ స్కెచ్

**- రాయలసీమ లిఫ్ట్ పేరుతో వైసీపీ పన్నాగం - ఎన్జీటీ ఆదేశాల ముసుగులో చేతులెత్తేసిన జగన్ ప్రభుత్వం - నీటి యాజమాన్యంపై అవగాహన లేని వైసీపీ నేతలది చౌక రాజకీయ డ్రామా - సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఘాటు వ్యాఖ్యలు**

**వెంకటగిరి / కండలేరు, (రాజధాని వార్తలు):** రూ.900 కోట్ల ప్రజాధనాన్ని దోచుకునేందుకే రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును వైసీపీ ప్రభు త్వం ప్రారంభించి, దోపిడీ పూర్తయ్యాక ఎన్జీటీ ఆదేశాల పేరుతో చేతులెత్తేసిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణలు ఆరోపించారు. కండలేరు జలాశయం వద్ద రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ప్రజెంటేషన్ అనంతరం కూటమి పార్టీల నేతలతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడికి పేరొస్తుందనే కక్షతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ముచ్చుమర్రి ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. అదే ప్రాజెక్టు కొనసాగించి ఉంటే నేడు ఈ సంక్షోభమే ఉండేది కాదన్నారు.

**జగన్ హయాంలోనే అన్ని అడ్డంకులు**

2020 ఆగస్టులోనే రాయలసీమ ఎత్తిపోతల చేపట్టవద్దని కేంద్ర జలశక్తి మంత్రి ఆదేశించారని, 2020 జూలై 30న సీడబ్ల్యూసీ అప్రైజల్, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా పనులు చేయవద్దని కేఆర్ఎంబీ స్పష్టం చేసిందని తెలిపారు. 2020 అక్టోబర్ 29న ఎన్జీటీ పనులు నిలిపివేయాలని ఆదేశించిందని, 2021 జూన్ 25న తెలంగాణ ఫిర్యాదుతో పనులు మొదలు పెట్టవద్దని కేఆర్ఎంబీ మరోసారి పేర్కొందని గుర్తు చేశారు. పర్యావరణ అనుమ



తులు లేకుండా పనులు చేపట్టినందుకు 2024 ఏప్రిల్ 24న ఎన్జీటీ వివరణ కోరగా, రూ.100 కోట్ల జరిమానా విధించిందని, అందులో వైసీపీ ప్రభుత్వం రూ.25 కోట్లు చెల్లించిందన్నారు.

**రివర్స్ టెండరింగ్ మాటలు - ఎక్సెస్ రేట్ల పనులు**

రివర్స్ టెండరింగ్ అంటూ ప్రజలను మభ్యపెట్టిన జగన్ ప్రభుత్వం, రాయలసీమ ఎత్తిపోతల పనులను మాత్రం ఎక్సెస్ ధరలకు పెద్దిరెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ కంపెనీకి అప్పగించిందని సోమిరెడ్డి, కురుగొండ్ల ఆరోపించారు. మట్టిపనుల పేరుతో రూ.900 కోట్ల వరకు దోచుకుని, ఆపై ఎన్జీటీ ఆదేశాలను సాకుగా చూపించి ప్రాజెక్టును వదిలేశారన్నారు.

**నదుల అనుసంధానానికి ఎన్టీఆర్ బాట**

నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టింది దివంగత ఎన్టీఆర్ అని, దాన్ని ముందుకు తీసుకెళ్తున్నది చంద్రబాబు నాయుడేనని స్పష్టం చేశారు. తెలుగు గంగ ప్రాజెక్టుతో కృష్ణా – పెన్నా నదులను అనుసంధానం చేసి మద్రాసుకు తాగునీరు, రాయలసీమకు సాగు – తాగునీరు అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు.

**సోమశిల - కండలేరు నీటి చరిత్ర**

146 టీఎంసీల సామర్థ్యం కలిగిన సోమశిల, కండలేరు జలాశయాలు దేశంలోనే అరుదైనవని, ఆసియాలోనే అతిపెద్ద మట్టికట్ట డ్యామ్‌గా కండలేరు గుర్తింపు పొందిందన్నారు. 134 టీఎంసీల నీటితో జలకళతో తొణికిసలాడుతున్న ఈ జలాశయాలను చూసి వైసీపీ నేతలు తట్టుకోలేక రాజకీయ డ్రామాలకు దిగుతున్నారని విమర్శించారు.

**నీటి దుర్వినియోగమే వైసీపీ పాలన**

2023లో రెండో పంటకు లక్ష ఎకరాలకు 40 టీఎంసీల నీటిని వినియోగించడం ద్వారా వైసీపీ ప్రభుత్వం నీటి యాజమాన్యంపై ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందో తేలిపోయిందన్నారు. లక్ష ఎకరాలకు 10 టీఎంసీలు సరిపోతే, అదనంగా 30 టీఎంసీలను వృథ చేశారని ఆరోపించారు. ఆ ఫలితంగానే తదుపరి సీజన్‌లో గూడూరు, కావలి ప్రాంతాల్లో 3.5 లక్షల ఎకరాలు బీడుగా మారాయన్నారు.

**వైసీపీకి ఇరిగేషన్‌పై మాట్లాడే హక్కు లేదు**

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం చంద్రబాబు నాయుడు రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఖర్చు పెట్టింది కేవలం రూ.2 వేల కోట్లేనని సోమిరెడ్డి విమర్శించారు. తెలుగు గంగ, గాలేరు – నగిరి, హంద్రీనీవా వంటి ప్రతి ప్రాజెక్టుపై ఎన్టీఆర్––చంద్రబాబు ముద్రే ఉందన్నారు. సాగు, తాగునీరు, జలాశయాలపై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని, నోర్లు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ, ఏపీ కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ నేత ఎస్ఎస్ఆర్ నాయుడు, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, గునుకుల కిషోర్, తిరుపతి పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు పులికొల్లు రాజేశ్వర రావు, వెంకటగిరి, బాలాయపల్లి, కలువాయి, రాపూరు, సైదాపురం మండలాల టీడీపీ పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, రావి సత్యనారాయణ, రఘురామిరెడ్డి, చెన్ను అశోక్ రెడ్డి, సుబ్రమణ్యం రాజు. అనేవారు సత్యనారాయణతో పాటు టీడీపీ–జనసేన–బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# రాయలసీమకు ద్రోహం చేసింది జగనే !

**- ఎత్తిపోతల పేరుతో దోపిడీ 102 ప్రాజెక్టులకు ప్రీక్లోజ్ - కండలేరుకు గుమ్మడికాయతో దిష్టి - వైసీపీ డ్రామాపై కూటమి ఎమ్మెల్యేలు ఫైర్**



**వెంకటగిరి / కండలేరు, (రాజధాని వార్తలు):** రాయలసీమకు జరిగిన ప్రతి అన్యాయానికి వైసీపీ అధినేత జగన్‌రెడ్డే ప్రత్యక్ష బాధ్యుడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణలు ఘాటు ఆరోపణలు చేశారు. రాయల సీమ ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రజలకు ఉపయోగపడే సాగునీటి పథకంగా కాకుండా, సొంత కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చే దోపిడీ యంత్రాంగంగా మార్చారని విమర్శించారు. ఆధారాలతో సహా వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలను ప్రజల ముందు ఉంచుతున్నామని స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం వైసీపీ నేతలు కండలేరు జలాశయం వద్ద చేసిన రాజకీయ డ్రామాకు నిరసనగా, మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నేతృ త్వంలో కూటమి పార్టీల నాయకులు నిండుకుండలా ఉన్న కండలేరు జలాశయానికి గుమ్మడికాయతో దిష్టి తీయించారు. వైసీపీ నేతల నరదృష్టి జలాశయంపై పడకుండా ప్రజల విశ్వా సంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

**ఎత్తిపోతలపై ఎన్జీటీ కొరడా - రూ.100 కోట్ల జరిమానా**

పర్యావరణ అనుమతులు లేకుండానే రాయలసీమ ఎత్తిపోతల పనులు చేపట్టడంపై 2024 ఏప్రిల్ 24న జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని కూటమి ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. అనంతరం ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా విధించగా, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.25 కోట్లు మాత్రమే చెల్లించిందన్నారు. నాలుగేళ్ల పాటు స్టే ఉన్నప్పటికీ కనీసం కౌంటర్ అఫిడవిట్ కూడా దాఖలు చేయని నిర్లక్ష్య పాలనకు ఇది నిదర్శనమని మండిపడ్డారు.

**రివర్స్ టెండరింగ్ పేరుతో మోసం**

రివర్స్ టెండరింగ్ అంటూ ప్రచారం చేసిన జగన్‌రెడ్డి, వాస్తవంగా రాయలసీమ ఎత్తిపోతల పనులను మాత్రం పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీకి అధిక ధరలకు అప్పగించారని ఆరోపించారు. మట్టిపనుల పేరుతో దాదాపు రూ.900 కోట్ల వరకు దోచుకుని, తర్వాత ఎన్జీటీ ఉత్తర్వులను కారణంగా చూపుతూ చేతులెత్తేశారని విమర్శించారు.

**102 సాగునీటి ప్రాజెక్టులకు ప్రీక్లోజ్**

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాయలసీమకు సంబంధించిన 102 సాగునీటి ప్రాజెక్టులను ప్రీక్లోజ్ చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. 2014--19 మధ్య టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.2,011 కోట్లేనని గణాంకాలతో వివరించారు.

**పట్టిసీమతోనే సీమకు నీరు**

ఒకప్పుడు పట్టిసీమ ప్రాజెక్టును ఎగతాళి చేసిన వైసీపీ నేతలే, అదే ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి, శ్రీశైలం నుంచి 120 టీఎంసీల నీటిని రాయలసీమకు అందించిన వాస్తవాన్ని మరచిపోయారని గుర్తు చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకే చంద్రబాబు నాయుడు రూ.6,163 కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు.

**అన్నమయ్య డ్యాం కూలినా జగన్ పర్యటన లేదు**

ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినా, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్‌రెడ్డి కనీసం పరిశీలనకు కూడా రాలేదని తీవ్ర విమర్శలు చేశారు. అదే చంద్రబాబు నాయుడు హంద్రీ–నీవా నీటిని రూ.3,870 కోట్లు ఖర్చు చేసి, కేవలం 100 రోజుల్లోనే 780 కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి అందించారని పోల్చి చెప్పారు.

**బడ్జెట్లలో సీమకు అన్యాయం**

వైసీపీ ప్రభుత్వం ఆరు బడ్జెట్లలో రూ.12 లక్షల కోట్ల కేటాయింపులు చేసినా, రాయలసీమ ప్రాజెక్టులకు ఇచ్చింది కేవలం రూ.2 వేల కోట్లేనని విమర్శించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌తో సహా రాయలసీమ ప్రాజెక్టుల్లో 80 శాతం పనులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాంలోనే పూర్తయ్యాయని గుర్తు చేశారు.

**నిజమైన జలదాతలు ఎన్టీఆర్-చంద్రబాబు**

రాయలసీమకు నిజమైన జలదాతలు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడేనని కూటమి ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో సాగునీటి రంగం అభివృద్ధికి కాదు, దోపిడీకి కేంద్రంగా మారిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఏపీ కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ నేత ఎస్ఎస్ఆర్ నాయుడు, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, గునుకుల కిషోర్, తిరపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు పులుకొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర పద్మశాలీ కార్పోరేషన్ డైరక్టర్ గంగాధర్. వెంకటగిరి, రూరల్, బాలాయపల్లి. రాపూరు, కలువాయి, సైదాపురం మం డలాల టీడీపీ పార్టీ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సామూహిక సంక్రాంతి సంబరాలు

**- టెక్నాలజీ యుగంలో వున్నా మన సంస్కృతి సాంప్రదాయాలు మరువ కూడదు - మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై వుంది - యువతలో మార్పు వచ్చింది, పండుగలప్పుడు పల్లెబాట పడుతున్నారు - ఉద్యోగ, వ్యాపారాల రీత్యా నగరాల్లో ఉంటున్నా మట్టి వాసనతో ముడిపడ్డ మన మూలాలు మరువకూడదు - కోవూరు ప్రజానీకం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలి - ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డాక్టర్ అర్జున్ రెడ్డి - విడవలూరులో సామూహిక సంక్రాంతి సంబరాల సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలకు వేదికగా నిలిచింది విడవలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన తెలుగు దేశం కుటుంబ సభ్యులు నిర్వహించిన సామూహిక సంక్రాంతి సంబరాలలో పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు ప్రాణం పోసుకున్నాయి. సంక్రాంతి విశిష్టతను చాటి చెబుతూ గొబ్బెమ్మలు, రంగవల్లులు, గంగిరెద్ల విన్యాసాలు, హరిదాసుల ఆధ్యాత్మిక కీర్తనలు, గాలి పటాలు ఎగరేస్తూ పిల్లల కేరింతలు పల్లె పడుచుల కోలాటం, భోగి మంటలు, పిండి వంటల ఘుమఘుమలతో తెలుగు సంస్కృతిని కళ్లకు కట్టినట్టు ప్రదర్శిస్తూ వైభవంగా నిర్వహించిన సంక్రాంతి వేడుకలు చూపరుల హృదయాలు పులకించేలా జరిగాయి. సంబరాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం జరిగిన గోపూజ కార్యక్రమంలో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ గోమాతకు ప్రత్యేక హారతులు ఇచ్చారు. రంగు రంగుల ముగ్గుల పోటీలు హైస్కూల్ ప్రాంగణాన్ని హరివిల్లుగా మార్చేశాయి. ఈ ముగ్గుల మధ్యలో పెట్టిన గొబ్బెమ్మలు కనువిందు చేశాయి. సంప్రదాయ పద్ధతిలో రోలులో పిండి దంచడం, కొత్త కుండల్లో పొంగలి పొంగించడం చూస్తుంటే తెలుగుసంస్కృతి కళ్లముందు కదలాడింది. అరిసెలు, పిండి వంటల తయారీలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా కోలాటం గ్రూప్‌తో కలిసి గ్రామస్థులు వేసిన అడుగులు అందరినీ ఆకట్టుకున్నాయి. హరిదాసులకు, గంగిరెద్ల వారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన, ధాన్యం, వస్త్రాలు కానుకగా అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆకాశంలో రంగు రంగుల గాలిపటాలు ఎగరవేస్తూ యువత కేరింతలు కొట్టగా, తగ్ ఆఫ్ వార్ పోటీలు ఉత్కంఠను రేకెత్తించాయి. ముగ్గుల పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్న మహిళలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బహుమతులను పంపిణీ చేశారు. గ్రామీణ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలలో హైదరాబాద్ నుంచి వచ్చి కుటుంబ సమేతంగా పాల్గొన్న యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం మరియు రాష్ట ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. కోవూరు ప్రజానీకం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలని ఆమె ఆకాంక్షించారు. టెక్నాలజీ యుగంలో వున్నా మన సంస్కృతి సాంప్రదాయాలు మరువకూడదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై వుందన్నారు. గతంతో పోలిస్తే నేడు యువతలో మార్పు వచ్చిందని పండుగలప్పుడు పల్లెబాట పడుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, వ్యాపారాల రీత్యా నగరాల్లో ఉంటున్నా మట్టి వాసనతో ముడిపడ్డ మన మూలాలు మరువకూడదని పల్లెటూళ్ళ విశిష్టతను ఆమె కొనియాడారు. గ్రామీణ నేపధ్యం వున్న కోవూరు నియోజకవర్గం పాడి పంటలతో వర్ధిల్లుతూ ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. విడవలూరులో జరిగిన సామూహిక సంక్రాంతి సంబరాలలో విశిష్టఅతిధిగా విచ్చేసిన డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుతనం ఉట్టి పడుతున్న గ్రామీణ నేపథ్యంలో పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి త్వరలో ఛలో అమరావతి

## - శాంతియుత భారీ ర్యాలీ.. విజయవాడలో బహిరంగ సభ - మంత్రులు ఇతర ప్రముఖులకు ఆహ్వానం - పాత్రికేయులు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు - మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు సంతాపం ఘనంగా నివాళులు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి జనవరి నెలాఖ రులో చలో అమరావతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు. విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణలు తెలిపారు. మంగళవారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్‌లోని ఒక ప్రైవేటు హొటల్లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు పెండింగ్ సమస్యలు పరిష్కారానికి తమ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం మేరకు ఈనెల 25 దాటిన తర్వాత చలో అమరావతి కార్యక్రమం ఉంటుందని వీరు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తరలి వచ్చే జర్నలిస్టులతో కలిసి తొలుత విజయవాడలో భారీగా శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అలాగే తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మహాసభను నిర్వహించనున్నట్లు వీరు వివరించారు. కావున అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రానున్నారని వీరు చెప్పారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు కలగా మారిన ఇళ్ల స్థలాలు కేటాయింపు. పదవి విరమణ చేసిన జర్నలిస్టులకు పింఛన్ సదుపాయం ప్రమాద బీమా పథకం పునరుద్ధరణ వివిధ కమిటీల నియామకం వంటి 11 డిమాండ్ల పరిష్కారం కోసం తమ రాష్ట్ర కార్యవర్గం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఆయా కార్యక్రమాలకు మంత్రులు సమాచార శాఖ ఉన్నతాధికారులు ఇతర ప్రముఖులను కూడా ఆహ్వానించాలని తమ రాష్ట్ర కార్యవర్గం భావిస్తుందన్నారు. విజయవాడ వేదికగా జరిగే ఆయా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరానున్న నేపథ్యంలో రాష్ట్ర కమిటీ సన్నాహక ఏర్పాట్లు చేస్తున్నట్లు వీరు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికా వస్తున్న తరుణంలో ఆయా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని మరోసారి కోరడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి రవికుమార్, ఏ. సాంబశివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు. కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, గాజువాక ప్రాంతం నుంచి పితాని, ప్రసాదు, గొడవ రాంబాబు, రాజశేఖర్, కెవిఎస్ శర్మ, పక్కి వేణు ఇంకా మధురవాడ నుంచి బి.ఆనందరావు, భీమిలి నుంచి రంగధామం, పద్మనాభం గోపాలపట్నం తదితర ప్రాంత కార్యవర్గ సభ్యులంతా పాల్గొన్నారు. వీరందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక కానుకలు మిఠాయిలు గంటల శీను బాబు పి.నారాయణ. జి శ్రీనివాసరావు తదితరులు చేతుల మీదుగా అందజేశారు.

**జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు మృతికి ఘనంగా నివాళులు**

ఇటీవల కాలంలో మృతి చెందిన ఆంధ్రప్రభ శ్రీకాకుళం డెస్క్ ఇన్చార్జి కిషోర్ పబ్లిక్ స్పీచ్ ఎడిటర్ సుంకరి రాజా ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి లక్ష్మణరావు సీనియర్ జర్నలిస్టు మధురవాడ సాంబశివరావు తండ్రి అద్దంకి వెంకటేశ్వరరావు గోపాలపట్నం ప్రాంతానికి చెందిన టీవీ ఫైవ్ శేషు తండ్రి అంబటి విజయ రాజు మృతి చెందడం పట్ల ఫెడరేషన్ కార్యవర్గం రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించింది. ఆయా కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టుల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వారి "సహాయ" తీరు అందరికీ "స్ఫూర్తి"దాయకం

## - సహాయస్ఫూర్తి ఫౌండేషన్‌కు 10 ఏళ్లు - వారి సహాయం అందాలి నిండు నూరేళ్లు - సాయికుమార్, సాయి రేవంతుల "సేవా తత్పరత" నేటి యువతకి ఆదర్శప్రాయం





**గజపతినగరం/ విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక మొసానిక్ టెంపుల్‌లో సహాయస్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పడి 10 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆదివారంనాడు పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. నిస్సహాయులకు తానున్నానని చెప్పకనే చెప్పి వారికి సహాయం అందించాలనే లక్ష్యంతోనే ఫౌండేషన్‌కు అంకురార్పణ చేయడం జరిగిందని అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, సాయి రేవంతులు విలేకరులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసుల నాయుడు, లోక్ సత్తా అధ్యక్షులు బిశెట్టి బాబ్జి మాట్లాడుతూ పేదలకు, నిస్సహాయులకు సేవ చేయాలనుకోవడం ఎంతో మంచి గుణం అని, అది దేవుడిచ్చిన వరమని అన్నారు పదవ వార్షికోత్సవంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేశారు. గత పది ఏళ్లలో ఫౌండేషన్ తరపున ఎన్నో రక్తదాన శిబిరాలు నేత్ర సంబంధిత పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేయించడం జరిగిందని, అదేవిధంగా అనాధ ఆశ్రమాలువృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు అందజేయడం, దుస్తులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలనే తపన ఫౌండేషన్‌కి ఉందని సాయికుమార్, సాయి రేవంత్ అన్నారు.



సహాయస్ఫూర్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ప్రజా స్వామ్యం తెలుగు దినపత్రిక,న్యూస్ టైమ్స్ తెలుగు దినపత్రిక ద్వారా ఎంతో మందికి చేరవేస్తూ ఎంతోమందికి సహాయం అందజేయడంలో ఒక వంతెనలా పనిచేస్తున్న ప్రజాస్వామ్యం ఎడిటర్ మజ్జి శివకుమార్, స్టాఫ్ రిపోర్టర్ శిరువూరి శ్రీనివాసరాజు లను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షురాలు బెహరా రమ్య, అభ్యుదయ విద్యాసంస్థల అధినేత సి.హెచ్.శారద, శంకర్ ఫౌండేషన్ ఫౌండర్ రాధాకృష్ణ, బొంతల కోటి శంకర్రావు, బంగార్రాజు, సెట్విజ్ అధికారి భరత్ ,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కె ఆర్ డి ప్రసాద్, డివిఆర్ మాస్టారు, ప్రసాద్(బ్యాంకు), విశ్వనాథం, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

## - మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం నియోజకవర్గ ప్రజలందరికీ నియోజకవర్గ వైకాపా మాజీ శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి సరికొత్త వెలుగులు తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మీ కష్టాలు, బాధలు భోగిమంటల్లో పోవాలని, కొత్త ఆనందాలు, సంతోషాలు వెల్లి విరియాలని భోగభాగ్యాల భోగి పండుగను మీ కుటుంబ సభ్యులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే బొత్స ఒక ప్రకటన ద్వారా నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళ రైతులకు ముగ్గుల పోటీలు నిర్వహించిన సింజంట కంపెనీ ప్రతినిధులు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం దెబ్బగడ్డ గ్రామంలో రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా రైతులకు ముగ్గులు పోటీలు నిర్వహించిన సింజంట కంపెనీ ప్రతినిధులు ఈ పోటీలలో భాగంగా రైతులకు చీడపీడలమీద అవగాహన కల్పిస్తూ వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను మహిళా రైతులకు వివరిస్తూ సంక్రాంతి సందర్భంగా వారితో మమేకమై ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలైన మహిళా రైతులకు సింజంట కంపెనీ సేల్స్ మేనేజర్ అయిన ఉప్పాడ సందీప్ బాబు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దెబ్బగడ్డ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# "బొంతలకోటి"కి ఘన సత్కారం



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ బొంతలకోటి శంకర్రావు మరో ఘన సత్కారము అందుకున్నారు.ఇటీవల ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొంది, వరల్డ్ బుక్ అఫ్ రికార్డులో స్థానం సంపాదించుకొని, మహారాష్ట్ర విద్యారంగంలో ఉపాధ్యాయులకు కళాబోధనను అమలు చేసినందుకు గాను సహాయస్ఫూర్తి ఫౌండేషన్ బొంతల కోటి శంకర్రావు మాస్టారును ఘనముగా సత్కరించింది. కళా ప్రక్రియల ద్వారా దేశంలో జానపద కళారూపాలతో పాఠ్యాంశాలను బోధించి, వినూత్నమైన బోధన పద్ధతుల అమలు చేసి, ఐదు వేల పాటలు రచించి, ఒత్తిడి ఆందోళన లేని విద్యా విధానాన్ని అమలు చేసి జానపద కళా ప్రక్రియలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శిక్షణను అందించి 370 అవార్డ్స్ సాధించినందుకు గాను సహాయస్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.వై.వి. సాయి రేవంత్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ గాదె శ్రీనివాసుల నాయుడు, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, శంకర్ ఫౌండేషన్ డైరెక్టర్ కె.రాధాకృష్ణ, అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చింత.శారద చేతులు మీదుగా అవార్డు అందుకొని ఘన సత్కారం పొందడం ఆనందంగా ఉందని బొంతలకోటి మాస్టారు ఈ సందర్భంగా అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బొంతలకోటిని లైన్స్ క్లబ్, చైతన్య భారతి, జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు, ఉప విద్యాశాఖధికారి కె.మోహనరావు, ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరామారావు అభినందించారు.

# సంక్రాంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు స్వర్గీయ జన్ని ముత్యాలు జ్ఞాపకార్థం ఎడ్ల బండి పోటీలు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం ఏ వెంకంపేట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్వర్గీయ శాసనసభ్యులు జన్ని ముత్యాలు జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్లు అలాగే ఎడ్ల బండి పోటీలను. సాంప్రదాయ బద్ధంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీలను మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. సాంప్రదాయ దుస్తుల్లో స్త్రీలు ప్రత్యేకంగా ఆకర్షణీయమైన ముగ్గులను తీర్చిదిద్ది ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రారంభించారు మంత్రి తరపాగా ధరించి ఉల్లాసంగా ఈ పోటీలలో పాల్గొన్నారు విజేతలకు బహుమతులు ప్రధానం చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని తెలుగు ప్రజలందరికీ ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు సాంప్రదాయబద్ధంగా అందరూ కలిసి పండగను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల రాబోయే భావితరాలకు మన పండగల యొక్క సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించిన వారిగా వారిని తీర్చిదిద్ద గలందుకు మనమందరం కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా నిర్వహించుకోవాలని ఆమె తెలిపారు. వాలీబాల్ పోటీలలో ప్రారంభ విజేత మొదటి స్థానం మక్కువ జట్టు రెండవ స్థానం ఊటగడ్డ గ్రామం మూడవ స్థానం బొబ్బిలి జట్టు కైవసం చేసుకున్నాయి ఎడ్ల బండి పోటీలలో కన్నంపేట మొదటి స్థానం పాత ఇవ్వాల్సిన రెండో స్థానం కడకల్లా వీర ఘట్టం మూడవ స్థానం కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బొబ్బిలి శాసనసభ్యులు రాజా బేబీ నాయన పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు: రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సర్ప్, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి సరికొత్త వెలుగులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మీ కష్టాలు, బాధలు భోగిమంటల్లో పోవాలని, కొత్త ఆనందాలు, సంతోషాలు వెల్లి విరియాలని భోగభాగ్యాల భోగి పండుగను మీ కుటుంబ సభ్యులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తున్నానని మంత్రి శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఅ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఛి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట





**కరప, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందనడానికి ఉదాహరణగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం, నడుకుదురు, పెనుగుదురు, పేపకాయలపాలెం, అరట్లకట్ట గ్రామాల్లో రూ.36 లక్షల నిధులతో నిర్మించనున్న ప్రజా ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలనలో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో రూ.36 లక్షల వ్యయంతో పక్కా భవనాలు నిర్మించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు కొన్ని కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, ఇకపై శాశ్వత భవనాల్లో సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు ఏఎన్ఎంలు, నలుగురు ఆశా వర్కర్లను నియమించామని తెలిపారు. ఈ కేంద్రాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తాయని, 14 రకాల రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. అలాగే పల్లె పండుగ-2.0 కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో రూ.8 కోట్ల 83 లక్షల వ్యయంతో 92 సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, చిక్కాల రామచంద్ర రావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, కూరాడ వెలుగుబంట్ల సూర్య నారాయణమూర్తి (సూరిబాబు), దూడల నారాయుడు, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, యాళ్ల పండు, బత్తుల సతీష్, రెడ్డిపల్లి నారాయణ రావు, పి.హరిబాబు, మామిడాల వెంకటేష్, రంభాల వెంకటేశ్వరరావు, వెంకన్న చౌదరి, గొల్లపల్లి చంద్రశేఖర్, భాస్కర తమ్మయ్య, అబ్బీరెడ్డి గోవింద్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

**- రాష్ట్రప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు - రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగువారి పెద్ద పండుగ, ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ సంక్రాంతి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు మంత్రి నారాయణ తెలిపారు. తెలుగు వారి వారసత్వానికి, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగ జేసి ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మి కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

# ప్రతి శాఖ 'ఏ' గ్రేడ్ సాధించాల్సిందే: జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ పనితీరును మెరుగుపరుచుకుని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం ద్వారా 'ఏ' గ్రేడ్ సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన కీలక సూచనలు చేశారు. డిసెంబర్-2025 నెలకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రగతిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్, పనితీరులో వెనుకబడిన శాఖలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం జిల్లాలో 31 శాఖలు 'సి' గ్రేడ్‌లో ఉండటంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. కేవలం 27 శాఖలు మాత్రమే 'ఏ' గ్రేడ్ సాధించాయని, మిగిలిన 20 శాఖలు 'బి' గ్రేడ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పోలీస్, హౌసింగ్, ఉద్యానవన శాఖలు తమ గ్రేడింగ్‌ను మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థూల ఉత్పత్తి (జి డి పి) లో 70 శాతం వాటా కలిగిన 53 కీలక ఆర్థిక సూచీలపై శాఖాధిపతులు ప్రత్యేక దృష్టి సారించాలని, వీటి ఆధారంగానే జిల్లా అభివృద్ధి అంచనా వేయబడుతుందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సి ఎస్ ఎస్) అమలుపై స్పందిస్తూ.. పీఎం పోషణ్, ఉపాధి హామీ పథకాల్లో సాధించిన ప్రగతిని కొనసాగిస్తూనే, తక్కువ శాతం నమోదైన స్వచ్ఛ భారత్ మిషన్, ఐసీడీఎస్ వంటి విభాగాల్లో లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. డేటా ఎంట్రీ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి నెలా 5వ తేదీలోపు హెచ్‌ఓడీలు స్వయంగా డేటాను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రతి సమీక్షా సమావేశంలో కేపీఐల ప్రగతి ప్రాధాన్యత అంశంగా ఉంటుందని, నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిపివో పి.బాలాజీ, మున్సిపల్ కమిషనర్ అప్పలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** చోడవరం మండలం చోడవరంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రెసిడెంట్ ఎం.నాగ రాజు చేతుల మీదుగా జర్నలిస్టుల మిత్రులందరికీ స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ జవాబుదారీతనం అధికారులను ప్రశ్నించడం, అవినీతిని బహిర్గతం చేయడం, ప్రజల పక్షాన నిలబడటం. జర్నలిస్టులు ఉంటారు. వీరు సమాజానికి పాత్ర పోషిస్తూ, అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచుతారు. ప్రజలకు అవగాహన కల్పిస్తారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకు రావడానికి జర్నలిస్టులు కృషి చేస్తారు. పాత్రికేయుల సంక్షేమమే లక్ష్యంగా కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమములో పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan